# ఈఏపీసెట్‌లో ఎస్ఆర్ విద్యార్థుల సత్తా

ఎంపీసీ ఇంజనీరింగ్ విభాగంలో జె. గురుమోహన్ చరణ్ రాష్ట్ర స్థాయిలో 369వ ర్యాంకు సాధించగా ఎం. నివాస్ రెడ్డి 2824, ఆర్. అభినయ్ 3194, ఎ. చరణ్ తేజ 3200, డి. వర్షిత్ 4114, బి. వాంగ్మయి 4181 ర్యాంకులు సాధించారు. ఈ విభాగంలో ఐదు వేల లోపు 6 మంది, పది వేల లోపు 17 మంది, పదిహేను వేల లోపు 71 మంది, ఇరవై వేల లోపు 139 మంది విద్యార్థులు ర్యాంకులు సాధించారు. అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ విభాగంలో జె. శ్వేత 351వ ర్యాంకు సాధించగా పి. సాయి రుద్ర తేజ 1677, పి. హన్మిత 2182, పి. రాహుల్ ఆదిత్య 2491, జి. సరిత 4303, ఆర్. రిషిక 4308, ఎల్. స్మిలిత 4623 ర్యాంకులు సాధించారు. ఈ విభాగంలో ఐదు వేల లోపు 7 మంది, పది వేల లోపు 17 మంది, పదిహేను వేల లోపు 64 మంది, ఇరవై వేల లోపు 102 మంది విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా నిర్వహించిన విద్యార్థుల సన్మాన కార్యక్రమంలో డీజీఎం గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, ఎస్ ఆర్ సంస్థల్లో అమలు చేస్తున్న టాప్ క్లాస్ షెడ్యూల్స్, అత్యాధునిక అప్‌డేటెడ్ స్టడీ మెటీరియల్, వారాంతపు పరీక్షలు, సగటు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధతో నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతుల వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని తెలిపారు. ఇంటర్ విద్యతో పాటు ప్రారంభం నుంచే కోచింగ్ తరగతులు నిర్వహించడం విద్యార్థులకు ఎంతో ఉపయోగపడిందన్నారు. నిజామాబాద్ జోనల్ ఇంచార్జి శ్రీకాంత్ మాట్లాడుతూ గ్రామీణ, పట్టణ ప్రాంత విద్యార్థులకు గత 12 సంవత్సరాలుగా ఎస్ఆర్ విద్యాసంస్థల విజయానికి మార్గదర్శకంగా నిలుస్తోందన్నారు. మెరుగైన హాస్టల్ సౌకర్యాలు, పరిశుభ్రమైన ఆహారం విద్యార్థుల అభివృద్ధికి దోహదపడుతున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా విజయం సాధించిన విద్యార్థులను సంస్థ చైర్మన్ వరదా రెడ్డి, డైరెక్టర్లు మధుకర్ రెడ్డి, సంతోష్ రెడ్డి, సీఈఓ సురేందర్ రెడ్డి అభినందించారు.

ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ అజేందర్ రెడ్డి, హన్మంత్ రావు, శ్రీధర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, మురళీ ధర్, నరసింహ రెడ్డి, జోనల్ అకౌంట్ ఆఫీసర్ రమేష్ రెడ్డి, విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు.

# బండి సంజయ్ కేంద్ర మంత్రిగా కొనసాగితే దేశానికే అవమానకరం

ఎల్బీనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో బూత్ లెవెల్ ఏజెంట్లతో ఆదివారం జరిగిన 'మన బూత్ – మన బాధ్యత' అనే కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాన మంత్రి భేటీ బచావో.. బేటి పడావో అంటాడు.. కానీ భారతదేశంలో మొట్ట మొదటి సారి ఓ కేంద్ర మంత్రి కొడుకు మీద లుక్ అవుట్ నోటిసులు ఇచ్చే పరిస్థితి వచ్చిందన్నారు. కేంద్ర మంత్రిని బర్తరఫ్ చేయకుంటే విచారణ సజావుగా జరగదని, మైనర్ బాలికను అన్యాయం చేసింది కేంద్ర మంత్రి కొడుకు అయితే, బాధితురాలి తల్లి దండ్రులను స్వయంగా కేంద్ర మంత్రి భయపెట్టారని తెలిపారు. ముఖ్యమంత్రి కేంద్ర మంత్రి కలిసి హనీ ట్రాప్ అని మీడియాని మనీ ట్రాప్ లో వేశారని ఎద్దేవా చేశారు. అలాగే అధికాంరలోకి వచ్చిన రెండున్నర సంవత్సరాల కాలంలో హైదరాబాద్ నగరాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షోభంలోకి నెట్టిందని ఆయనన్నారు. హైదరాబాద్ నగరం తిరిగి అభివృద్ధి పట్టాలు ఎక్కాలంటే కేసీఆర్ ప్రభుత్వాన్ని తీసుకురావడమే ఏకైక మార్గమని




తెలిపారు. అలా జరగాలంటే ఇప్పటినుంచే హైదరాబాద్ కార్పొరేషన్ ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేయాలన్నారు. టిమ్స్ ఆస్పత్రుల నిర్మాణంలో జాప్యానికి నిరసనగా త్వరలో భారీ ధర్నా కార్యక్రమం చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ నగరానికి చెందిన ప్రజా ప్రతినిధులు, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# ఉత్తమ బ్రాహ్మణ విద్యార్థులకు సన్మానం

నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ :తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ సంఘం ఇందూర్ శాఖ ఆధ్వర్యంలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ 2026 పరీక్షల్లో 90 శాతం కంటే ఎక్కువ మార్కులు సాధించిన బ్రాహ్మణ విద్యార్థులకు ఆదివారం ప్రతిభా పురస్కారాలు అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఇంటర్మీడియట్‌లో రాష్ట్ర స్థాయిలో తొలి ర్యాంకు సాధించిన నిజామాబాద్‌కు చెందిన బ్రాహ్మణ విద్యార్థిని మదనపల్లి మృధుల ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అక్కన్న గారి మహేష్ పంతులు కుమార్తె అయిన మృధుల, 1000 మార్కులకు గాను 996 మార్కులు సాధించి రాష్ట్ర ప్రథమ ర్యాంకు సాధించడం నిజామాబాద్ జిల్లాకే గర్వకారణమని పలువురు అభినందించారు. తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ సంఘం ఇందూర్ శాఖ ప్రధాన కార్యదర్శి రమేష్ కులకర్ణి మాట్లాడుతూ, గత పది సంవత్సరాలుగా సంఘం ఆధ్వర్యంలో ప్రతిభావంతులైన బ్రాహ్మణ విద్యార్థులను సత్కరించడం కొనసాగుతోందని తెలిపారు. విద్యా ప్రోత్సాహంతో పాటు అనేక సేవా కార్యక్రమాలు కూడా నిర్వహిస్తూ సమాజ అభ్యున్నతికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కే.అనంతరావు (విశ్రాంత అధ్యాపకులు), కే.మధుసూదన్ రావు (రిటైర్డ్ జూనియర్ కాలేజ్ లెక్చరర్), కే.కృష్ణారావు (రిటైర్డ్ డిప్యూటీ డీఈఓ), ప్రానేశ్వర్ రావు (రిటైర్డ్ ఎంఈఓ), అశోక్ శర్మ (రిటైర్డ్ ఎంఈఓ), అప్పాల కిష్టయ్య (రిటైర్డ్ హెడ్‌మాస్టర్), అలాగే లక్ష్మీ గణపతి ఆలయ వ్యవస్థాపకులు అరుణ్ కుమార్ శర్మ హాజరై విద్యార్థులకు పురస్కారాలు అందజేశారు.

ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు కన్జర్కర్ భూపతి రావు, కోశాధికారి మిలింద్ కుమార్,



సహాయ కార్యదర్శి నాలం రమేష్ రావు, ఉపాధ్యక్షులు కొలవి విజయ్ కుమార్, సౌమ్య భరద్వాజ్‌తో పాటు సంఘ సభ్యులు లక్ష్మీనారాయణ భరద్వాజ్, రత్నాకర్ రావు, రాజకాంత్ రావు కులకర్ణి, మదన్ దీక్షితులు, పుల్కల్ రమేష్, కోస్లీ చంద్రశేఖర్, మల్లికార్జున్ రావు, జయంత్ రావు, లక్ష్మీకాంత్ రావు, దామోదర్ రావు, అర్చన తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కోసం త్వరలో అఖిలపక్ష సమావేశం

### కమిటీ తొలి సమావేశంలో కీలక నిర్ణయాలు



సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీలు ప్రొఫెసర్ కోదండరాం, అద్దంకి దయాకర్, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, మోతె శోభన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపుకు ప్రభుత్వం అధికారికంగా కమిటీ ఏర్పాటు చేయడంపై ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి సమావేశంలో ధన్యవాదాలు తెలిపారు. అమర వీరుల జ్యోతి కార్యాలయం కింద తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ కార్యాలయం ఏర్పాటు చేయాలని సమావేశంలో నిర్ణయించారు. అలాగే తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ, 1969 ఉద్యమకారులు, ఉద్యోగ సంఘాలు, కళాకారుల జేఏసీ, సబ్బండ వర్గాల జేఏసీ, కుల సంఘాలు, న్యాయవాదుల జేఏసీతో పాటు వివిధ జిల్లాల్లో ఉన్న ఉద్యమ సంఘాల నుంచి ప్రతిపాదనలు స్వీకరించాలని కమిటీ నిర్ణయించింది. రాష్ట్రవ్యాప్తంగా జిల్లా పర్యటనలు నిర్వహించి ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టాలని కూడా నిర్ణయించారు. ఉద్యమకారుల గుర్తింపుకు నాలుగు కేటగిరీలుగా ప్రతిపాదనలు సిద్ధం చేశారు. తెలంగాణ ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయిన అమరవీరులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించారు. ఉద్యమంలో గాయపడిన వారిని రెండో కేటగిరీగా గుర్తించాలని ప్రతిపాదించారు. ఉద్యమ సమయంలో అరెస్టులు, జైలు శిక్షలు, కేసులు ఎదుర్కొన్న వారిని మూడో కేటగిరీలో చేర్చాలని నిర్ణయించారు. గ్రామీణ, క్షేత్రస్థాయిలో ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న వారిని నాలుగో కేటగిరీలో గుర్తించాలని సూచించారు. వీరి గుర్తింపుకు పేపర్ కటింగ్స్, ఆధారాలను పరిశీలించాలని కమిటీ అభిప్రాయపడింది. అలాగే తెలంగాణ ఉద్యమంలో పౌరసమాజం తరఫున కీలకంగా వ్యవహరించిన వ్యక్తుల అభిప్రాయాలు కూడా తీసుకోవాలని నిర్ణయించారు. 1969, 1972, 1996 తెలంగాణ ఉద్యమాల్లో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని భావిస్తున్నారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి, చరిత్రను కాపాడేందుకే ఈ కమిటీ ఏర్పాటు చేసినట్లు సభ్యులు పేర్కొన్నారు. ఉద్యమకారుల ఎంపిక రాజకీయాలకు అతీతంగా జరుగుతుందని స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో కొందరికే పరిమితమైన సహాయం అందిందని, ఇకపై అలాంటి పరిస్థితి లేకుండా అన్ని వర్గాల ఉద్యమకారులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కేరళ పర్యటన ముగించుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తిరిగి వచ్చిన అనంతరం కమిటీ ప్రతిపాదనలపై ఆయనతో సమావేశమై చర్చించాలని కమిటీ నిర్ణయించింది.

## నియోజకవర్గాల్లో ప్రజల సమస్యల పట్ల ప్రభుత్వాన్ని ఎండగట్టాలి

ఈ సమావేశంలో ఎంపీ మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాలో పార్టీ కార్యకలాపాలు ఆశించినంత జరగడంలేదని ఆయన ఒకింత ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల జగిత్యాల్ కేంద్రీయ విద్యాలయ స్థల విషయం లో అక్కడి నాయకులు బాగా పోరాటం చేశారని, అదే విధంగా కోరుట్ల నియోజకవర్గంలో పార్టీ కార్యక్రమాలు, ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమాలు జరిగాయని, స్థానిక సమస్యలపై అక్కడి నాయకులు గట్టిగా పోరాడుతున్నారని అన్నారు. ఇటీవల మున్సిపల్ ఎన్నికల కారణంగా నిజామాబాద్ అర్బన్ లో కొంతవరకు రూరల్ నియోజకవర్గాల్లో కూడా కొన్ని కార్యక్రమాలు జరిగాయని, కానీ మిగతా నియోజకవర్గాల్లో ప్రభుత్వ ప్రజా వ్యతిరేక కార్యక్రమాలు పెద్దగా కనిపించడం లేదని అభిప్రాయపడ్డారు. ప్రజల సమస్యల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వంపై నిరంతరం పోరాడాలని ఎంపీ ధర్మపురి అర్వింద్ తెలిపారు.

## జోరుగా బెల్ట్ షాపుల నిర్వహణ...!

గ్రామాల వారీగా కొన్ని మద్యం దుకాణాలకు ఏకంగా రూ. 5 లక్షల వరకు వేలం పాటలు నిర్వహించి మరీ బెల్టు షాపులు ఏర్పాటు చేయడం గమనార్హం.

**సిట్టింగ్‌లకు కూడా అనుమతి**

కేవలం అమ్మకాలే కాకుండా, ఈ షాపుల వద్దే మద్యం తాగేందుకు 'సిట్టింగ్' ఏర్పాట్లు కూడా బహిరంగంగానే చేస్తున్నారు. అన్ని రకాల బ్రాండ్ లు అందుబాటులో ఉంచుతూ బెల్టు నిర్వాహకులు దందా సాగిస్తున్నారు.

అక్రమ విక్రయాలతో సామాన్య కుటుంబాలు చిన్నాభిన్నమవుతున్నాయని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎక్సైజ్ అధికారుల మౌనం. . . మామూళ్ల మత్తులో ఉన్నారా ? అక్రమ విక్రయాలు బాహాటంగా జరుగుతున్నా ఎక్సైజ్ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరించడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అధికారులకు నెలవారీగా భారీ ఎత్తున మామూళ్లు అందుతుండటం వల్లే వారు చర్యలు తీసుకోవడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి బెల్టు షాపులను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## భీమ్ గల్ మండల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ గా మల్లెల లక్ష్మణ్



భీమ్ గల్, బతుకమ్మ :భీమ్ గల్ మండల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ గా పట్టణ కేంద్రానికి చెందిన మల్లెల లక్ష్మణ్ నియమితులయ్యారు. ఈ మేరకు అధిష్టానం ఆదివారం ఉత్తర్వులను జారీ చేశారు. ఈ సందర్బంగా లక్ష్మణ్ మాట్లాడుతూ పార్టీ నాపై ఉంచిన నమ్మకానికి, నాకిచ్చిన భాద్యతకు సరియైన న్యాయం చేస్తానన్నారు. తన నియమాకానికి కృషి పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, పార్టీ కానిస్టెన్సీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ లకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## వేల్పూర్ మండల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్‌గా రంగు అనిల్ గౌడ్



వేల్పూర్, బతుకమ్మ :వేల్పూర్ మండల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ గా మండలం లోని సాహెబ్ పేట్ కు చెందిన రంగు అనిల్ గౌడ్ నియమితులయ్యారు. అనిల్ నియామకంకు సంబంధించిన ఉత్తర్వులను పార్టీ అధిష్టానం ఆదివారం జారీ చేసింది. ఈ మేరకు తన నియమాకానికి కృషి చేసిన పార్టీ కానిస్టెన్సీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి నాకు అప్పగించిన భాద్యతను నికచ్చిగా నిర్వహిస్తానని ఆయన అన్నారు.

## హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించిన డబ్ల్యూహెచ్ఓ

### వేగంగా వ్యాప్తి చెందుతున్న ఎబోలా వైరస్



వెబ్ డెస్క్, బతుకమ్మ :ప్రాణాంతక ఎబోలా వైరస్ తో ఆఫ్రికా ఖండంలోని కాంగోలో 88 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 300 మంది ఈ వైరస్ బారిన పడినట్టు స్థానిక అధికారులు వెల్లడించారు. కాంగో పొరుగు దేశమైన ఉగాండాలో కూడా వైరస్ ఆనవాళ్లు బయట పడ్డాయి. ఎబోలా వ్యాప్తి ద్రష్ట్యా ప్రపంచ ఆరోగ్య సంస్థ గ్లోబల్ హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించింది. ప్రపంచ దేశాలకు తక్షణ ముప్పు లేకపోయినా కాంగో పొరుగు దేశాల్లో వేగంగా వ్యాపించే ప్రమాదముందని హెచ్చరించింది. ఇతర దేశాల్లో ఇప్పటికే పలు కేసులు నమోదనైట్టు తెలిపింది.